క్లుప్తంగా

మృతుడి కుటుంబానికి చేయూత



మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న గ్రామపెద్దలు, గ్రూప్ సభ్యులు

చిలుకూరు : మండల పరిధిలోని బేతవోలు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పిల్లి సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో గ్రామానికి చెందిన బీటీఎల్ ఎంటర్‌టైన్‌మెంట్ గ్రూప్ సభ్యులు స్పందించి బుధవారం రూ. 26,100 ఆర్థికసాయాన్ని గ్రామపెద్దల సమక్షంలో మృతుడి కుటుంబస భ్యులకు అందజేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు వనపర్తి రామారావు, అక్కినపల్లి జానకీరామాచారి, రెమిడాల ఆనందరావు, గ్రూప్ అడ్మిన్ బెక్కం వెంకటేష్, బూర నవీన్, అక్కినపల్లి భరత్, రెమిడాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

నేరేడుచర్ల : మున్సిపాలిటీ పరిధిలోని రామాపురంలో షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు పూర్తిగా దగ్ధమై సర్వం కోల్పోయిన శ్రీరాముల వెంకటేష్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ రణపంగ నాగయ్య బుధవారం రూ.5 వేల విలువైన నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్, తిరుపతయ్య, భాగ్యమ్మ, జయమ్మ, చిన్నయ్య, రామస్వామి ఉన్నారు.

డీసీసీ అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలని వినతి

హుజూర్‌నగర్ : తనకు డీసీసీ అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలని హుజూర్‌నగర్ మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ కోరారు. ఈమేరకు బుధవారం హైదరాబాద్‌లో ఏఐసీసీ పరిశీలకుడు సారత్ రౌత్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. తమ కుటుంబం గత 30 ఏళ్లుగా వివిధ పదవుల్లో కాంగ్రెస్ పార్టీకి సేవ చేసినట్లు ఆయనకు వివరించినట్లు తెలిపారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు.

పాఠశాలల కరస్పాండెంట్లకు అబ్దుల్ కలాం అవార్డులు

నేరేడుచర్ల : దివంగత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లకు లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ఎస్ఏ మెంబర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుడు డాక్టర్ సతీష్‌రెడ్డి చేతుల మీదుగా అబ్దుల్ కలాం అవార్డులు అందజేశారు. అవార్డు అందుకున్న వారిలో నేరేడుచర్లకు చెందిన ప్రగతి, అంజలి, అభ్యాస్ స్కూల్‌ల కరస్పాండెంట్లు కొప్పుల భాస్కర్‌రెడ్డి, అలక సైదిరెడ్డి, శీలం సీతారాంరెడ్డిలు ఉన్నారు.

జూదరుల అరెస్టు

పాలకవీడు : డబ్బులు పెట్టి అష్టా చమ్మా ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై కోటేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంంలోని జాన్‌పహాడ్‌దర్గా సమీప వనంలో మంగళవారం రాత్రి కొందరు వ్యక్తులు అష్టాచమ్మా ఆడుతున్నట్లు అందిన సమాచారం మేరకు దాడి చేసి అష్టాచమ్మా ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని, వారు రావిపహాడ్, జాన్‌పహాడ్‌దర్గా గ్రామాలకు చెందిన వారిగా గుర్తించామని తెలిపారు. వారి వద్ద నుంచి రూ.2 వేల నగదు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

ఆలయ భూముల కౌలు పెంపు

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీపార్వతీ భీమలింగేశ్వరస్వామి ఆలయ భూముల కౌలును ఎకరానికి రూ. 5 వేల నుంచి 8 వేలకు పెంచేందుకు రైతులు అంగీకరించినట్లు ఈఓ గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. బుధవారం ఆలయంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పెరిగిన కౌలు రేటు 2027 – 28 వరకు మూడేళ్లు అమలులో ఉంటుందని చెప్పారు. అనంతరం ఆలయ హుండీ లెక్కించగా రూ.60 వేల ఆదాయం లభించినట్లు తెలిపారు. బూరుగడ్డ ఆలయ ఈఓ లక్ష్మణరావు, అర్చకులు శ్రీనివాసశర్మ, నాయకులు ఓరుగంటి నాగేశ్వరరావు, కీతా మల్లికార్జునరావు, కె.అరవింద్ రెడ్డి, కె.శ్రీనివాస్ రెడ్డి, పి.అశోక్, సి.సురేష్, కౌలు రైతులు పాల్గొన్నారు.

ప్రో కబడ్డీ అంపైర్ వీరస్వామికి సన్మానం



వీరస్వామిని సన్మానిస్తున్న కబడ్డీ అసోసియేషన్ జిల్లా నాయకులు

హుజూర్‌నగర్ : చెన్నైలో ఇటీవల జరిగిన ఇంటర్‌నేషనల్ ప్రో కబడ్డీలో అంపైర్‌గా వ్యవహరించిన గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామానికి చెందిన కొంపల్లి వీరస్వామిని కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అల్లం ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నామా నరసింహారావు బుధవారం హుజూర్‌నగర్‌లో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ రమేష్ బాబు, జాతీయ క్రీడాకారులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ‘అమృత్ 2.0’

- రూ.11 కోట్లతో మూడు తాగునీటి ట్యాంకుల నిర్మాణం
- వేగంగా కొనసాగుతున్న పనులు



సాయి హనుమాన్ వెంచర్‌లో నిర్మిస్తున్న తాగునీటి ట్యాంకు

నేరేడుచర్ల : అమృత్ 2.0 పథకం కింద నేరేడుచర్ల మున్సిపాలిటీలో చేపడుతున్న మూడు తాగునీటి ట్యాంకుల నిర్మాణ పనులు ముమ్మరంగా కొసాగుతున్నాయి. మున్సిపాలిటీకి పూర్తిస్థాయిలో మంచినీటిని అందించేందుకు అమృత్ 2.0 పథకం కింద రూ.11 కోట్ల వ్యయంతో 12 లక్షల నీటి సామర్థ్యం గల మూడు మంచినీటి ట్యాంకులను నిర్మిస్తున్నారు. పట్టణంలోని పద్మావతి వెంచర్‌లో 6 లక్షల నీటి సామర్థ్యం గల మంచినీటి ట్యాంకు, అంభిక వెంచర్‌లో 3 లక్షల నీటి సామర్థ్యం గల మంచినీటి ట్యాంకు, సాయి హనుమాన్ వెంచర్‌లో మూడు లక్షల లీటర్ల సామర్థ్యం గల నీటి ట్యాంకులు నిర్మిస్తున్నారు. ఈ మూడు ట్యాంకుల నుంచి పట్టణంలోని 15 వార్డుల్లో నివసిస్తున్న ప్రజలకు మంచినీటిని అందించనున్నారు. ట్యాంకు నిర్మాణ పనులను గత ఏడాది నవంబర్ 29వ తేదీన రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఇప్పటికి 50 శాతానికి పైగా పనులు పూర్తయ్యాయి. ఇప్పటికే మున్సిపాలిటీలో 10 లక్షల నీటి సామర్థ్యం గల మంచినీటి ట్యాంకులు ఉండగా వీటితో పాటు అమృత్ 2.0 కింద నిర్మిస్తున్న మూడు ట్యాంకులు అందుబాటులోకి వస్తే పట్టణంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది.

మార్చి నాటికి పనులు పూర్తి

“అమృత్ 2.0 పథకం కింద చేపడుతున్న మూడు ట్యాంకుల నిర్మాణ పనులను 2026 మార్చి నాటికి పూర్తి చేస్తాం. ట్యాంకు పనులు పూర్తి కాగానే మున్సిపాలిటీలోని 15 వార్డుల ప్రజలకు తాగునీటిని అందించి నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కారిస్తాం.

– స్వాతి, ఏఈ, నేరేడుచర్ల

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



మాట్లాడుతున్న పర్యావరణవేత్త సురేష్‌గుప్తా

కోదాడ : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, ఈ విషయంపై విద్యార్థులు సామాన్య ప్రజలను చైతన్యం చేయాలని ప్రముఖ పర్యావరణవేత్త సురేష్ గుప్తా కోరారు. బుధవారం కోదాడలోని కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ గ్రీన్ కార్ప్, కళాశాల ఆర్థికశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వదేశీ ఉత్పత్తుల ప్రదర్శనలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశాభివృద్ధికి స్వదేశీ ఉత్పత్తులను ఉపయోగించాలని కోరారు. పర్యావరణహిత స్వదేశీ ఉత్పత్తులతోనే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని, ఉపాధి మెరుగవుతుందన్నారు. కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ అప్పారావు, గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం పరిశోధన బృందం సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడొచ్చు



అనంతగిరి : సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారిణి డాక్టర్ పుష్పలత

నడిగూడెం : గుండెపోటు వచ్చిన వ్యక్తికి తక్షణమే సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడవచ్చని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్.లక్ష్మీ ప్రసన్న తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సీపీఆర్‌పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శారద, నడిగూడెం పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ హరినాథ్, ప్రధానోపాధ్యాయురాలు కరుణ, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఏఎన్ఎం రాధ, ఆశా కార్యకర్త లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన

మునగాల : మండలంలోని తాడువాయి శివారులో గల సెయింట్స్ అన్స్ పాఠశాలలో విద్యార్థులకు రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి వినయ్‌కుమార్, వైద్యాధికారిణి వైష్ణవి, ఆరోగ్య విస్తరణాధికారి బి.భాస్కర్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆశా కార్యకర్త మయూరి పాల్గొన్నారు.

అనంతగిరిలో..

అనంతగిరి : గుండెపోటుకు గురై మరణించిన వారిని నిమిషాల వ్యవధిలో సీపీఆర్ చేసి బతికించవచ్చని అనంతగిరి మండల వైద్యాధికారిణి డాక్టర్ పుష్పలత తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సీపీఆర్‌పై అవగాహన కల్పించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ కే.హిమబిందు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీధర్, హెచ్‌ఈఓ ఉపేందర్, సూపర్‌వైజర్ ఉమామహేశ్వరి, ఎంఎల్‌హెచ్‌పీ పరమేశ్వరి, ఉమాదేవి, నరసింహారావు, రెవెన్యూ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ల అమలు బాధ్యత బీజేపీదే



మేళ్లచెరువు : రాస్తారోకో చేస్తున్న సీపీఐ నాయకులు



హుజూర్‌నగర్ : ఆర్డీఓ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

హుజూర్‌నగర్ : తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు బాధ్యత బీజేపీ వహించాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును రాష్ట్ర గవర్నర్ వెంటనే ఆమోదించి అమల్లోకి తీసుకురావాలని కోరుతూ బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్‌లో ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల సాధనకు ఈ నెల 18న తలపెట్టిన బంద్‌కు సీపీఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లేశ్వరి, వై.రమేష్, ఎం.వెంకయ్య, సైదులు, నరసయ్య, వెంకటేశ్వర్లు, సీతారాములు, మల్లయ్య, ప్రసాద్, పుల్లయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని ధర్నా

గరిడేపల్లి : తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంటులో చట్టం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోకల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బీసీ హక్కుల సాధన సమితి, సీపీఐ పిలుపు మేరకు బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కవితకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ప్రధాని సైదులు, చిక్కుల సైదులు, పోకల ఆంజనేయులు, అంబటి వెంకటరెడ్డి, అంబటి గోవిందరెడ్డి, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, మంగళపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


మేళ్లచెరువులో రాస్తారోకో

మేళ్లచెరువు : బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం మేళ్లచెరువులో ప్రధాన రహదారిపై సీపీఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో గొంగిరెడ్డి భద్రారెడ్డి, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణే ప్రభుత్వ లక్ష్యం



కోదాడ : బాలాజీనగర్‌లో గేదెకు టీకా వేస్తున్న డాక్టర్ పెంటయ్య



నేరేడుచర్ల : పెంచికల్‌దిన్నలో టీకాల పంపిణీని ప్రారంభిస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్ సత్యనారాయణ

కోదాడ రూరల్ : పశువుల్లో గాలికుంటు వ్యాధి నిర్మూలనే భారత ప్రభుత్వ ధ్యేయమని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.పెంటయ్య తెలిపారు. బుధవారం కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీనగర్‌లో 7వ విడత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీని ఆయన ప్రారంభించారు. అనంతరం పశుపోషకులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. మూడు మాసాల వయసున్న దూడ నుంచి నిండు సూడి పశువు వరకు అన్నింటికీ టీకాలు వేయించాలని సూచించారు. నవంబర్ 14 వరకు ఈ టీకా పంపిణీ కార్యక్రమం కొనసాగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుపోషకులు స్వామి, సైదా, బాలాజీ, సిబ్బంది సాగర్, నజీర్ పాల్గొన్నారు.

టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

నేరేడుచర్ల : ప్రభుత్వం పశువులకు అందిస్తున్న ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ ఏడీ సత్యనారాయణ అన్నారు. బుధవారం నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేసే కార్యక్రమాన్ని మండల పశువైద్యాధికారి నరేష్‌తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎల్ఎస్ఏ హుస్సేన్, దుర్గాభవాని, ఓఎస్ ఇస్మాయిల్, విజయ్‌కుమార్, గోపాలమిత్రలు మెరుగు రామయ్య, సైదులు, భాస్కర్, భుజంగరావు, సాయికృష్ణ, వంశీకృష్ణ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం : పశువైద్య శిబిరాలను పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్.బి.అఖిల కోరారు. బుధవారం మండల పరిధిలోని బృందావనపురం, సిరిపురం, తెల్లబల్లి గ్రామాల్లో పాడి గేదెలకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సిరిపురం వైద్యాధికారి డాక్టర్.మాడుపల్లి రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

మోతె : పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సిరికొండ క్లస్టర్ పశువైద్యాధికారి డాక్టర్ కె.శ్రావణి అన్నారు. బుధవారం రావిపహాడ్‌లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. జేవీఓ నాగమ్మ, గోపాలమిత్రలు బీక్య, వెంకటరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

వారాంతానికి 15 మెట్రిక్ టన్నుల యూరియా దిగుమతి

మఠంపల్లి : మండలానికి ఈ వారాంతానికి రైతులకు సరిపడా 150 మెట్రిక్ టన్నుల యూరియా దిగుమతి కానున్నట్లు మండల వ్యవసాయ అధికారి బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం మఠంపల్లిలోని వ్యవసాయ కార్యాలయంలో యూరియా సరఫరా, ధాన్యం కొనుగోళ్లపై పీఏసీఎస్ చైర్మన్, సీఈఓ, ఏఈఓలు, ఎరువుల డీలర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 17న మఠంపల్లిలో పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం, ఐకేపీ కేంద్రం ప్రారంభించనున్నట్లు తెలిపారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రయ్య, సీఈఓ తిరుపతయ్యస్వామి, ఏఈఓలు, ఎరువుల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలి

మోతె : స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ కోరారు. బుధవారం మండలంలోని బుర్కచర్ల గ్రామంలో జరిగిన వికలాంగుల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల సమయాల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గోగుల శేఖర్‌రెడ్డి, జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జింజిరాల సుధాకర్, ఉప్పునూతల నర్సయ్య, వీరమ్మ, ఏసు, బుల్లి, కొండ సైదులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల గుర్తింపునకు గ్రామ సభలు

నడిగూడెం : 2026– 27 ఏడాదికి గాను ఉపాధి హామీ పథకం పనుల గుర్తింపునకు బుధవారం నడిగూడెం మండల కేంద్రంతో పాటు బృందావనపురం గ్రామంలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ యల్.మల్సూర్‌నాయక్ మాట్లాడుతూ.. ప్రతి కూలీకి ఉపాధి పనులు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏపీఓ రవీందర్, పంచాయతీ కార్యదర్శులు యలక ఉషారాణి, నారాయణరెడ్డి, టీఏ అంజిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు నక్క పద్మ, కొరట్ల వెంకటేశ్వర్లు, దున్నా శ్రీనివాస్, దున్నా లింగయ్య, కూలీలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ పుస్తకాలు అందజేత



పుస్తకాలు అందజేస్తున్న ఉపాధ్యాయులు

గరిడేపల్లి : ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా గరిడేపల్లి మండల పరిధిలోని పొనుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆ పాఠశాల ఇంగ్లిష్ ఉపాధ్యాయుడు కట్టా శ్రీను తల్లిదండ్రులు కట్టా ఆగ్నేశమ్మ ఆంతోనిల జ్ఞాపకార్థం ఎన్ఎంఎంఎస్ పుస్తకాలను బుధవారం అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వై.నర్సకుమారి, ఉపాధ్యాయులు ముత్తినేని కోటేశ్వరరావు, ఎం.ప్రభాకర్, కె.శ్రీను, ఎన్.శ్రీనివాస్, పి.శ్రీనివాస్, నగేష్, రాంప్రసాద్, మణికుమారి, జ్యోతి, అరుణ, సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీ బంద్‌కు ఏఐవైఎఫ్ మద్దతు

గరిడేపల్లి : బీసీ రిజర్వేషన్ల సాధనకు ఈ నెల 18న బీసీ జేఏసీ చేపట్టిన బంద్‌కు ఏఐవైఎఫ్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు పంగ సైదులు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన ఏఐవైఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి మెండె లింగరాజు, ఏఐఎస్ఎఫ్ నాయకుడు నరేష్, హలీం, ఈద ప్రసాద్, చింతలచెరువు పుల్లయ్య, పంగ సైదయ్య, నందిపాటి సతీష్, చింతల నవీన్, ఎస్‌కే ఖాసీం సాహెబ్, మధు, సుధాకర్, కాశయ్య, నవీన్, ప్రసాద్, లింగరాజు, నాగేశ్వరరావు, శ్రీకాంత్, గోపి, రాములు, నరేష్ పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ల బోర్డులపై వ్యాపార ప్రకటనలు తొలగించాలి

హుజూర్‌నగర్ : పోలీస్ స్టేషన్ల బోర్డులపై వ్యాపార ప్రకటనలు తొలగించాలని మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు కోరారు. ఈమేరకు నూతన డీజీపీ శివధర్‌రెడ్డికి వినతిపత్రం పంపినట్లు తెలిపారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. డిజిటల్ బోర్డుల విధానం వచ్చిన తర్వాత నాటి ఆంధ్రప్రదేశ్‌లో పోలీస్ స్టేషన్ల బోర్డులపై వ్యాపార ప్రకటనలు రావడం మొదలయిందని, ప్రజలు ఎక్కువగా సందర్శించేది పోలీస్ స్టేషన్ కావడంతో వ్యాపార వర్గాల వారు పోలీస్ శాఖ బోర్డులను వ్యాపార ప్రకటనలుగా మార్చుకున్నారని అన్నారు. తెలంగాణలో బోర్డులు తొలగించి దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలని ఆయన కోరారు.

ఘనంగా ఏపీజే అబ్దుల్‌కలాం జయంతి



కోదాడ : అబ్దుల్‌కలాం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



నేరేడుచర్ల : అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

కోదాడ : దేశం కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం అని పలువురు కొనియాడారు. బుధవారం ఆయన జయంతిని పురస్కరించుకొని కోదాడ పట్టణంలోని గాంధీ పార్క్‌లో గల ఆయన విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులతో పాటు వివిధ సంఘాలు, సంస్థల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు, రిటైర్డు అధ్యాపకులు మంత్రిప్రగడ భరతరావు, శ్రీరామకవచం వెంకటేశ్వర్లు, పోతుగంటి నాగేశ్వరరావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కె. నయీం, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేరేడుచర్లలో..

నేరేడుచర్ల : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం దివంగత మాజీ రాష్ట్రపతి, భారతరత్న ఏపీజే డాక్టర్ అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, ఉపాధ్యాయులు ఎం.సైదులు, రషీద్‌ఖాన్, శౌరీ, వెంకటేశ్వర్‌రావు, అన్నపూర్ణ, నర్సింహారావు, నాగమణి, అశ్రోస్, భానుమతి, జానయ్య, రామ్మూర్తి, బికోజీ, బాలు, యాదగిరి, నగేష్, లాల్‌సాహెబ్, సరస్వతి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతు శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం



గరిడేపల్లి : పొనుగోడులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ కవిత



మోతె : విభళాపురంలో ఐకేపీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీఓ, సంతోష్‌రెడ్డి

గరిడేపల్లి : రైతు శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయమని తహసీల్దార్ బండారు కవిత అన్నారు. బుధవారం మండలంలోని పొనుగోడు గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం అందించే రూ. 2389 మద్దతు ధరను పొందాలని అన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కమల, మండల వ్యవసాయ అధికారి ప్రీతమ్‌కుమార్, ఏఈఓ మనోజ్‌కుమార్, నారాయణస్వామి, ఉపేందర్, రైతులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మోతె : రైతులు ధాన్యం దళారులకు విక్రయించి మోసపోవద్దని ఎంపీడీఓ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు కొత్తగూడెం, మామిళ్లగూడెం, విభళాపురం, రాంపురంతండా, అన్నారుగూడెం, ఉర్లుగొండ, బుర్కచర్ల, అప్పన్నగూడెం, రావిపహాడ్, హుస్సేనబాద్, నామవరం గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించి మాట్లాడారు. ఏపీఎం మంజుల, సీసీలు ఉపేందర్, విజయలక్ష్మి, మాజీ జెడ్పీటీసీ పుల్లారావు, ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, పులి ఈదయ్య, వీఓఏలు, రైతులు పాల్గొన్నారు.

బూరుగడ్డలో..

హుజూర్‌నగర్ : మండలంలోని బూరుగడ్డ మాచవరంలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్ ప్రారంభించారు. సీఈఓ కీర్తి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు వీరయ్య, బండెల్లి, గోపయ్య, సైదులు, రామయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక



గరిడేపల్లి : నందినిని అభినందిస్తున్న ఎంఈఓ ఛత్రునాయక్, పీడీ, ఉపాధ్యాయులు

గరిడేపల్లి : రాష్ట్ర స్థాయి అండర్ – 14 బాలికల కబడ్డీ పోటీలకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కొమరాజు నందిని ఎంపికై నట్లు ఎంఈఓ ఛత్రునాయక్ బుధవారం తెలిపారు. హుజూర్‌నగర్‌లో ఈ నెల 14న జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాల కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. గురువారం నుంచి 18 వరకు రంగారెడ్డి జిల్లా పటాన్‌చెరువులో జరగబోయే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో నందిని పాల్గొంటుందని తెలిపారు. ఈ సందర్భంగా నందినిని అభినందించారు. కార్యక్రమంలో పీడీ బి.హుస్సేన్, ఉపాధ్యాయులు సాయిల్, నాగరాజు, సత్యనారాయణ, భాగ్యలక్ష్మి, నాగేందర్, కృష్ణప్రసాద్, సీఆర్పీలు రామకృష్ణ, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హర్షవర్ధన్ ఎంపిక



హర్షవర్ధన్

హుజూర్‌నగర్ : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో మొదటి సంవత్సరం చదువుతున్న దేవిశెట్టి హర్షవర్ధన్ అండర్– 17 విభాగంలో రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌కు ఎంపికై నట్లు ప్రిన్సిపాల్ జి.శ్రీనివాస్ బుధవారం తెలిపారు. భువనగిరిలో జరిగిన ఎస్‌జీఎఫ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ సెలక్షన్స్‌లో హర్షవర్ధన్ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌కి ఎంపికై నట్లు చెప్పారు. హైదరాబాద్‌లోని పటాన్ చెరువులో ఈనెల 16వ తేదీ నుంచి 18వరకు జరిగే రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో హర్షవర్ధన్ పాల్గొంటాడని ఆయన పేర్కొన్నారు. హర్షవర్ధన్‌ను అధ్యాపకులు, విద్యార్థులు, స్థానికులు అభినందించారు.

రేపటి నుంచి క్రీడాకారుల ఎంపిక

మునగాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కోదాడ నియోజకవర్గ స్థాయి క్రీడల పోటీలు, ఎంపికలు శుక్రవారం ప్రారంభిస్తున్నట్లు మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు, ఎస్‌జీఎఫ్ మాజీ కార్యదర్శి ఆజాంబాబా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్– 14, 17విభాగాలకు చెందిన బాలబాలికలు పాల్గొనవచ్చని తెలిపారు.

బీజేపీ ముమ్మాటికీ బీసీల ద్రోహి



పిటిషన్ ప్రతులు దహనం చేస్తున్న నాయకులు

నేరేడుచర్ల : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్రానికి పంపితే అక్కడ పెండింగ్‌లో ఉంచడాన్ని చూస్తుంటే బీజేపీ ముమ్మాటికీ బీసీల ద్రోహి అని అర్థమవుతోందని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు అన్నారు. బీసీ రిజర్వేషన్లపై మాధవరెడ్డి హైకోర్టులో వేసిన పిటిషన్ ప్రతులను బుధవారం నేరేడుచర్ల ప్రధాన కూడలి దహనం చేసి మాట్లాడారు. జనాభా ప్రాతిపదికన విద్య, వైద్యం, ఉపాధి, ఉద్యోగ రంగాలతో పాటు చట్టసభల్లో, స్థానిక సంస్థలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు చిలకరాజు శ్రీను, వెంకట్, వెంకటయ్య, అవిరేండ్ల నాగేంద్రబాబు, ఇంజమూరి మల్లయ్య, అరుణ్‌కుమార్, రామస్వామి, గోవిందు, ముత్యాలు, భాస్కర్, భరత్, శ్రీనివాస్, వెంకన్న, సత్యనారాయణ, రాంప్రసాద్, సత్యనారాయణ, శేఖర్, సాయిచరణ్, రాపర్తి శ్రీను, పుల్లారావు, సురభి సైదులు తదితరులు ఉన్నారు.

బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలని వినతి

చిలుకూరు : స్థానిక సంస్థల ఎనికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కోరుతూ బుధవారం బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో చిలుకూరులో తహసీల్దార్ ధృవకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య, బీసీ సంఘం నాయకులు వేనేపల్లి వెంకటేశ్వర్లు, మండవ వెంకటేశ్వర్లు, సాహెబ్ అలీ, చేపూరి కొండలు, చిలువేరు ఆంజనేయులు, ముక్కా వీరబాబు, కస్తూరి వెంకటి, మాచర్ల వెంకటి, రాజశేఖర్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

నడిగూడెం : చట్టాలపై ప్రతి విద్యార్థికి అవగాహన ఉండాలని మునగాల సీఐ రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్‌లో నిర్వహించిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కృషి, పట్టుదలతో ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మద్యం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం ఎస్ఐ గందమళ్ల అజయ్‌కుమార్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు కీతవారిగూడెంలో న్యాయ విజ్ఞాన సదస్సు

హుజూర్‌నగర్ : గరిడేపల్లి మండలం కీతవారిగూడెంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించనున్నట్లు హుజూర్‌నగర్ మండల న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా హుజూర్‌నగర్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, సీఐ చరమందరాజు, పలువురు న్యాయవాదులు పాల్గొని అంతర్జాతీయ పేదరిక నిర్మూలన అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తారని వారు తెలిపారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

నడిగూడెం : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని బహుజన సామాజిక న్యాయ ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ గుండు విజయ రామారావు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం స్థానికంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లను రెడ్డి జాగృతి సంఘం వ్యతిరేకిస్తూ కోర్టులో పిటిషన్ వేయడం తగదన్నారు. బీసీల ఎదుగుదలను చూసి ఓర్వలేకనే 42 శాతం రిజర్వేషన్లను వ్యతిరేకిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ ప్రకారమే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.